ప్రజల మాట ప్రగతి బాట

# నాగార్జున సాగర్ నియోజకవర్గం


పానుగోతుతండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవాని

## గిరిజనుల పక్షపాతి సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

త్రిపురారం, నవంబర్17: గిరిజన పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీ మణి భవాని అన్నారు. శుక్రవారం మండలం లోని కుంకుడుచెట్టుతండా, పానుగోతుతండా, పెద్దతండా గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి భగత్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వాని దేనన్నారు. దివ్యాం గుల సంక్షేమం, వారి బాగోగుల కోసం ప్రతినెల రూ.3వేల పింఛన్ అందిస్తుందని బీఆర్‌ఎస్ ప్రభు త్వమేనని తెలిపారు. పానుగోతుతండాలో దివ్యాం గులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే దివ్యాంగు లంతా కారు గుర్తుకు ఓటేసి గెలిపిం చాలని ఆమె కోరారు. రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం అందించడం, గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ రాత్లా నాగలక్ష్మీరాందాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో బీఆర్‌ఎస్ మండల మహిళ అధ్యక్ష, కార్యదర్శు మాద ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ, నేనావత్ గోవింద్, రాత్ల ఝాన్సీ, ఉప సర్పంచ్ సురేష్‌నాయక్, పకీరానాయక్‌తో పాటు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే రైతుల సంక్షేమం సాధ్యం

- ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్


త్రిపురారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 17: రైతుల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం నిడమ నూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 270వ బూత్ లో ఎమ్మెల్యే నోముల భగత్ గెలుపు కోసం ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించినట్లుయితే రైతుబం ధును రూ.16వేలకు పెంచుతున్నట్లు సీఎం కేసీ ఆర్ ప్రకటించారని ఆయన తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ నియోజకవర్గాన్ని అభివృ ద్ధిలో నడిపిస్తున్న నోముల భగత్‌కు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నిడ మనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, సుధాకర్‌రెడ్డి, నగిరి శ్రీను, నారా యణ, రామలింగయ్య, నాగయ్య పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ చేతిలోనే రాష్ట్రం క్షేమం

హాలియా: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ చేతిలో ఉంటేనే క్షేమంగా ఉంటదని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, జెడ్పీ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డితో శుక్రవారం మండలంలోని వీర్లగడ్డతండ, పంగవానికుంటతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ గిరిజన తండా లను పంచాయతీలు చేయడంతో పాటు 6శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10శాతానికి పెం చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదేండ్లలో ఐదుగురు సీఎం వస్తారని ఎద్దేవా చేశారు. ఈ నెల 30న ఓటు వేసేటప్పుడు ప్రజ లు ఆలోచించాలని కోరారు. బీఆర్‌ఎస్‌తోనే నాగార్జునసాగర్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. గిరిజన నాయకుడు బాబురావునాయక్, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, గగ్గినపల్లి జయమ్మ ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్‌కు డీఏవీ విద్యార్థుల ఎంపిక

నందికొండ, నంబర్ 17: స్థానిక పైలాన్‌కాలనీ లోని డీఏవీ పాఠశాలలో చదివే చరణ్‌సాత్విక, స్వాతి అనే విద్యార్థులురాష్ట్ర స్థాయి టేబుల్ టెన్ని స్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బల్తజార్ శుక్రవాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీన నల్లగొండలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో చర ణ్‌స్వాతిక, స్వాతిలు ప్రతిభ కనభరిచి రాష్ట్ర స్థా యికి ఎంకయ్యారని పేర్కొన్నారు. వచ్చే నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటున్నట్లు చెప్పారు. పాల్గొ నున్నారు. విద్యార్థులను జెన్‌కో సీఈ మంగేష్‌కు మార్, ఎస్ఈ రఘురాం, రామకృష్ణ, పీఈటీ సాయికృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# పైరవీకారుల కాంగ్రెస్ కావాలా.. రైతుల మేలు కోరే బీఆర్‌ఎస్ కావాలా..!

- అభివృద్ధి పథంలో నాగార్జునసార్ నియోజకవర్గం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి
- బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి ఘన స్వాగతం


అనుములలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

నిడమనూరు, నవంబర్17: పైరవీకారుల కాం గ్రెస్ పార్టీ కావాలా.. రైతుల మేలు కోరే బీఆర్‌ఎస్ కావాలో.. ప్రజలే ఆలోచించుకోవాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని సూరేపల్లిలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవల్లి విజ యేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆయనకు మహిళలు కోలాట నృత్యం, డప్పు చప్పుళ్లతో ఎదురేగి హారతిచ్చి తిలకం దిద్ది ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ని యోజకవర్గం అభివృద్ధికి నోచుకోక వెనుకబాటుకు గురైందన్నారు. బీఆర్‌ఎస్ అధికారం చేపట్టిన తర్వాతనే నాగార్జునసాగర్ ప్రగతి బాట పట్టిందని తెలిపా రు. ఉప ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో చేపట్టిన అభివృద్ధి ప్రజల కండ్ల ముందు ఉందన్నారు. పదహారున్నరేండ్లు మం త్రిగా పనిచేసిన జానారెడ్డి అధికారం అనుభవించి హైదరాబాద్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశా రు. అధికారంలో ఉన్నన్నాళ్లు జానారెడ్డి సామాన్యు లను కలవలేదని ఆరోపించారు. నిరంతరం ప్రజ లకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరి ష్కారం కోసం కృషిచేస్తున్న తనను మరో మారు ఆశీర్వదించాలని కోరారు. నెల్లికల్ లిఫ్ట్, నంది కొండ, హాలియా మున్సిపాలిటీలు, డిగ్రీ కళాశాల ఏర్పాటు ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలు పోల్చుకోవాలని సూచిం చారు. రాష్ట్రం బాగుండాలంటే సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

### రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

హాలియా: సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నా రు. శుక్రవారం అనుముల మండలం కొట్టాల, చల్మారెడ్డిగూడెం, నాయుడుపాలెం, హజారి గూడెం, మాదారిగూడెం, పేరూరు, వీర్లగడ్డతండా, కొరివేనిగూడెం, పంగవానికుంట, పంగవాని కుంటతండా, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గ వెనుకబాటుకు జానారెడ్డి, కాంగ్రెస్ పార్టీయే కారణమని తెలి పారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు, తాగు, సాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడలేదా అని ప్రశ్నించారు. జానారెడ్డికి, ఆయన కుమారుడికి పదవి వ్యామోహం, అధికార దాహం తప్ప నియో జకవర్గంపై ఒక విజన్ లేదని ఎద్దేవా చేశారు. జానారెడ్డి గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రిగా ఉండి కూడా ప్రజలు తాగేందుకు నీటిసౌకర్యం కల్పించలేక పోయారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎవరెన్ని కుట్రలు చేసినా గెలు పు బీఆర్‌ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చే ఆరు గ్యారెం టీలకు వారంటీ లేదని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ గెలిస్తే ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాలను పెంచడంతో పాటు సౌభాగ్యలక్ష్మి, రైతుబంధు పెంపు, రూ.400కే గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం వంటి పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### తొమ్మిదిన్నరేండ్లలోనే అభివృద్ధి

గుర్రంపోడు: రాష్ట్రంలో తొమ్మిదిన్నరేండ్లలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శుక్ర వారం మండలంలోని బ్రహ్మణగూడెం గ్రామా నికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెబో యిన రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భగత్ కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భగత్ బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిం చారు.పార్టీలో చేరిన వారిలో ముంగి శ్రీకాంత్, ముంగి నితిన్, కట్టెబోయిన రవి, పగడాల సతీష్, కుంటిగోర్ల మహేష్, మర్రి నాగరాజు, కుంటి గోర్ల లక్ష్మణ్, రావుల వెంకనన్న, మర్రి నాగరాజు, కుంటిగోర్ల ఆనంద్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందు తాయని తెలిపారు. 60 ఏండ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన నాయకులు ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మరోమారు కేసీఆర్ ప్రభుత్వాన్ని అశీర్వదించ డా నికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ రామేశ్వరీధనంజయ్ పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. కల్లబొల్లి మాట లతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించేందుకు వస్తుందని హెచ్చరించారు. అధికారం కోసం వెంప ర్లాడుతున్న కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి బీఆర్ ఎస్‌కు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. సబ్బం డ వర్గాల కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిన బీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం చేసి లబ్ధి పొందాలని చూస్తున్న కాంగ్రెస్‌ని ప్రజలు నిలదీ యాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఎంపీపీ సుమతిపురుషోత్తం, హాలియా మార్కెట్ చైర్మన్ వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షులు సత్యపాల్, వెంకటేశ్వర్లు, స ర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు డేవిడ్, వెని గండ్ల ఎంపీటీసీ చింతమల్ల ప్రమీలావెంకన్న, మాజీ ఎంపీపీ ఏడుకొండల్, ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, బూత్ కమిటీ ఇన్‌చార్జి నేతాల వెంక టేశ్వర్లు, రావుల అంజయ్య, జానపాటి సైదయ్య, అంబటి కిరణ్, మారయ్య, మల్లెపల్లి నర్సయ్య, ఆవుల కోటేశ్వరరావు, రావుల వెం కటయ్య, జాన పాటి వెంకటయ్య, కొండేటి వెం కన్న, నాగరాజు, కొండేటి సుమంత్, మార్కెట్ డైరెక్టర్ పోశం శ్రీని వాస్‌గౌడ్, శ్రీనివాసరెడ్డి, సురభిరాంబాబు, ఆవుల వెంకటయ్య, సైదులు, బెడుదూరి వెంకట్‌రెడ్డి, చేగొండి కృష్ణ, అంజత్‌ఖాన్, అజ్గర్, మక్బూల్, పద్మవెంకటేశ్వర్లు, సైదులు తదితరులు ఉన్నారు.


సూరేపల్లిలో ఎన్నికల ప్రచారానికి హాజరైన మహిళలు


బ్రాహ్మణగూడెంలో గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

## సాయిబాబా ఆశ్రమంలో అన్నదానం

త్రిపురారం, నవంబర్17: మండల కేంద్రంలో ఉన్న సాయిబాబా ఆశ్రమంలో కార్తీకమాసం పురస్కరించుకొని స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు గురుస్వామి తెలిపారు. కార్తీకమాసం అంతా మధ్యాహ్నం 12గంటల నుంచి 3గంటల వరకు స్వాములకు అన్నదానం ఉంటుందని చెప్పారు.


అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులు